నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com

యువత స్వయంశక్తితో ఎదగాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



యువత స్వయంశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సన్‌షైన్ కాలనీ ఎదురుగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన చొక్కల్ల అనిల్‌కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పార్వతి రామలింగేశ్వర ప్రొడక్ట్స్ కంపెనీ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, నాయకులు రేగట్టే నరసింహారెడ్డి, ఎండి అజీజ్, శంకర్, ఎండి సర్వర్ అలి, ఎస్.కె సమద్, సంపత్, నరసింహ, శేఖర్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-డిండి



ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో డిండి మండలం ప్రతాప్ నగర్, జెత్య తండా గ్రామ క్రీడాకారులకు ఆదివారం క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతినాయక్, జేత్యా తండా మజీ సర్పంచ్ రామావత్ కేళి, కిషన్, మాజీ ఉప సర్పంచ్ వడ్త్య రవి, సేవ్య, గొప్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గణేష్ రాథోడ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్మల ప్రేమ్‌కుమార్, ఎస్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు అజయ్, రాజు, అమృత్, సైదులు, మర్యాద మధుసూదన్‌రెడ్డి, లోక్య, మల్లేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధన ఘనత అమరులదే



- వారి త్యాగం వెలకట్టలేనిది
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదేనని, అమర వీరుల త్యాగం వెలకట్టలేనిదాని కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ దాసరి హరిచందన పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో మనమంతా భాగస్వాములమని, అమరులైన తెలంగాణ బిడ్డలందరికి నివాళులర్పించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గళన్ని స్మరించుకోవడమే కాకుండా భవిష్యత్ కోసం ఎదురుచూడాల్సిన రోజుని ,ఎందరో అమరవీరుల త్యాగఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని, వేలాది మంది బిడ్డలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బలిఅయినందున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ప్రజలు అందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన అన్ని వర్గాల వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు .జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారాన్ని కోరుచూ జిల్లా ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు.ఆనాటి తెలంగాణ పోరాట అమరుల జ్ఞాపకార్థంగా నగరంలో గన్ పార్క్ వద్ద స్థూపాన్ని కట్టించినట్లు ఈ స్థూపమే మలి దశ పోరాటానికే స్ఫూర్తిగా నిలిచిందన్నారు.రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరములు పూర్తి చేసుకొని 11వ సంవత్సరములో అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భములో జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు సందర్భంగా జిల్లా ప్రజలందరికి నా హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 1969 ఉద్యమానికి ప్రత్యేక ప్రస్థానం ఉంది.జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లోని రక్షణలు అమలు కావడం లేదని భావించిన తెలంగాణ ప్రజలు తొలిసారిగా ఉద్యమించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు కదిలివచ్చారు. ఈ ఉద్యమంలో దాదాపు 300 మందికి పైగా అమరులయ్యారని తెలిపారు.రెండవ దశ ఉద్యమంలో 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" చేతుల్లోకి వెళ్ళడంతో విద్యార్థులు, ఉద్యోగసంఘాలు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేసినట్లు వివరించారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం అంశంపై 2010 లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసిందని,ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసిందని తెలిపారు. 2013 అక్టోబరు 3న కేంద్రమంత్రిమండలి ఆమోదం పొందిందని,2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుచేయబడి, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందిందని తెలిపారు.2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా రాష్ట్రం అంతటా తెలంగాణ చరిత్ర సంప్రదాయాలను ప్రదర్శించే సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలతో రాష్ట్రప్రభుత్వం ఈ వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.అనంతరం పోలీస్ సేవాపథకాలను ప్రదానం చేశారు. అంతకుముందు క్లాక్ టవర్ చౌరస్తా లోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ అమరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ చందనాదీప్తి,స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ టి. పూర్ణచంద్ర,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అదనపు ఎస్పీ రాములునాయక్, డీఆర్ఓ డి .రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రవి,జిల్లా అధికారులు,ఇతర అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ :పట్టణకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో



చిట్యాలటౌన్...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.చిట్యాల మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తీరును వివరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ కే.నాగరాజు, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కృష్ణ జాతీయజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు, సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, శీల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్యయాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం జాతీయజెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం, పశువైద్యశాల, పంచాయతీరాజ్, నీటి సరఫరా విభాగం, వ్యవసాయ సహాయసంచాలకులు కార్యాలయం, వ్యవసాయ అధికారి



నార్కట్‌పల్లి...

కార్యాలయం, మార్కెట్ కార్యాలయం, ఎంఆర్సీ భవనం, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం, కార్మిక శాఖ అధికారి కార్యాలయం, శ్రీ శక్తి భవనంలలో జాతీయజెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలయ్య పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చండూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఎగరవేసి ఆవిష్కరించి, జాతీయ గీతాలపన చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, ఎంపీడీవో కార్యాలయంలో వైస్‌ఎంపీపీ అవ్వారు గీతా శ్రీనివాస్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ, సన్ షైన్ స్కూల్‌లో కరెస్పాండెంట్ కోడి వెంకన్న, గాంధీజీ విద్యాలయంలో కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గీతా విద్యాలయంలో పోలోజు నరసింహ చారి, కృష్ణవేణి స్కూల్లో డైరెక్టర్ చంద్రశేఖర్‌లు జాతీయజెండాను, గ్రామపంచాయతీల లో గ్రామ సెక్రెటరీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీడీవో అనురాధ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి:మండల వ్యాప్తంగా మువ్వనల జెండా.. రెపరెపలాడుంది.తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి గిరిప్రసాద్ ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపీడీవో ఉమేష్, మహిళా శక్తి కార్యాలయంలో ఏపీఎం శ్రీదేవి, పోలీస్ స్టేషన్లో ఎస్సై నర్ర అంతిరెడ్డి, స్థానిక గ్రామపంచాయతీలో ఎంపీ ఓ సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో ఎంపీటీసీలు,పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, మేకల రాజిరెడ్డి, బొక్క కనకమ్మ, ఉంద్రా భాగ్యమ్మ, ఎంపీడీవో కార్యాలయం పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ పాల మోహన్, డిప్యూటీ తాసిల్దార్ ఆజం ఖాన్, ఆర్ఐ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, డిపిఓ మురళి, డీఈఓ భిక్షపతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్లు,ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో....టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్వి. యాదవ్, నాయకులూ కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, జంపాల చంద్రశేఖర్, ఎం ఏ. రఫీక్, దొంతినేని నర్సింహా రావు, రవి, కాంచనపల్లి క్రాంతి కుమార్, బొంత రమేష్, భూతం వెంకటయ్య, భూతం మంజుల తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో అమరవీరుల స్థూపం, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ ఆచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నల్గొండ మార్కెట్ కమిటీచైర్మెన్ జూకూరి రమేష్ పాల్గొన్నారు.



చండూరు...

కేతెపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్,కొర్రపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివతేజ, సహకార సంఘంలో చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.వివిధ గ్రామాలలో గ్రామ పంచయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పెద్దబసక మాధవి, వివిధ గ్రామాల అభివృద్ధి సభ్యులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు.ఎంపీపీ గంట లక్ష్మమ్మ,తహసీల్దార్ అన్వర్‌హుస్సేన్,ఎస్ఐప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జి ఏఓ నవీన్‌కుమార్, ఏపీఎం జానకి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐతగోని వెంకన్నగౌడ్ ఆయా కార్యాలయాల ముందు జెండాలను ఎగురవేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి

- తెలంగాణ ఉద్యమకారులు వేముల అందీప్

నవతెలంగాణ-శాలిగౌరారం

తుంగతుర్తి నియోజకవర్గంలో ఉద్యమకారులను ఏ ప్రాతిపదికన గుర్తించారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని,తెలంగాణ ఉద్యమకారులు వేముల అందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వేముల అందీప్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది ఉద్యమకారులు జైలు జీవితం గడిపి, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి వారిని గుర్తించకుండా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది తెలంగాణ ఉత్సవాలకు నియోజకవర్గ వ్యాప్తంగా 56 మందిని గుర్తించడం, 56 మంది పేర్లను ప్రభుత్వానికి నియోజకవర్గంలో నుంచి అధికారులు పంపడం పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తున్నామని ,అసలైన ఉద్యమకారులను గ్రామ గ్రామాన గుర్తించి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులను ఆదుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు.ఉద్యమకారులను ఆదుకుంటామని ఉద్యమకారుల పేర్లు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికారం చేపట్టిన తర్వాత ఉద్యమకారులను విస్మరిస్తుందని, కేసీఆర్ బాటలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అదే తరహాలో ముందుకు వెళ్తే కాంగ్రెస్ కు ఉద్యమకారులు తగిన తగిన బుద్ధి చెబుతారన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలం లోని నర్సింహాపురం గ్రామానికి చెందిన నేవీ ఆఫీసర్ మారెడ్డి సందీప్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే ఉద్యోగం సంపాదించి దేశరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న సందీప్‌రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు.వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.

మృతి పట్ల సంతాపం

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి రామయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్ రావు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపునకు సంసిద్ధం కావాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసి ఓట్ల లెక్కింపుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఆదివారం ఆమె జిల్లా పోలీస్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పై జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించనున్న పల్లి వద్ద సిబ్బంది, ఏజెంట్లు, అభ్యర్థుల వాహనాల పార్కింగ్ గాను తీసుకున్న చర్యలు, పార్కింగ్ నుండి కౌంటింగ్ కేంద్రం వరకు సెటిల్ వాహనాల ద్వారా సిబ్బందిని అలాగే ఏజెంట్లను చేరవేయడం, బందోబస్తు ఏర్పాటు, సిబ్బందికి అలాగే అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సౌకర్యాల వంటి అన్నింటిపై సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో వాటర్‌బాటిళ్ల,టీ, కాఫీ వంటివి అనుమతించబడవని, సెల్‌ఫోన్లు ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు సైతం అనుమతించడం జరగదని, గేటు వద్దే పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించి వాటన్నిటిని స్వాధీనం చేసుకొని డిపాజిట్ కేంద్రంలో ఉంచాలని ఆదేశించారు.సెక్యూరిటీ ఏర్పాట్లతో పాటు, భోజనము, ఇతర సౌకర్యాలు, ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అత్యవసర వైద్యసేవలు, తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం వంటివి సరిపోయినంతగా ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తక్షణమే వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక కౌంటింగ్ సైతం అక్కడే నిర్వహిస్తున్నందున మున్సిపల్ సిబ్బంది నాలుగు రోజులు నిరంతరం శానిటేషన్ నిర్వహించాలని ,ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి డేటా ఎంట్రీ ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్,టి. పూర్ణచంద్ర, డీఎఫ్ఓ రాజశేఖర్, అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఆర్ఓ డి.రాజ్యలక్ష్మీ నల్లగొండ ఆర్డీఓ రవి, జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

దేవాలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలకేంద్రంలోని సాయి మణికంఠ దేవాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కోసం తన వంతుగా విరాళం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవిని ఉద్దేశించి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ప్రచురించాయని అని మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్‌అన్నారు. ఆదివారం ఆ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ముఖ్య కార్యకర్త సమావేశం ఒకవైపు విద్యార్థి ఉద్యమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు కాలేజీల విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించే విధంగా ఉద్యమం నడుపుతూనే మరోవైపు తన మాదిగ జాతిని కూడా ఉద్యమంలో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేశాడన్నారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు బుడిగపాక లక్ష్మణ్,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్రస్వామి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు శెట్టిపల్లి చిరంజీవి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్, దేవరకొండ నరేష్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వీరస్వామి, మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

జిల్లాలో 9 సహకారసంఘాలకు ఎన్నికలు

- నిర్వహణకు షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని తొమ్మిది 9 సహకార సంఘాలకు అనగా 1 క్రెడిట్ సొసైటీ, 1మత్స్య సహకార సొసైటీ, ఆరు 6 లేబర్ కాంట్రాక్టు సంఘాలూ, 1 ఇతర సహకార సంఘాలకు రాష్ట్ర కొ ఆపరేటివ్ ఎన్నికల అథారిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు జాయింట్ రిజిస్ట్రార్, నల్గొండ జిల్లా సహకార అధికారి, రేపల్లె కిరణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు జూన్ 6 తేది నుండి జూన్ 28తేదిలోపు నిర్వహించుటకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.వివిధ సహకార సంఘాల ఎన్నికల ప్రతిపాదనలకు సంబంధించి విధి నిర్వహణలో ఉన్న సంఘ పాలకవర్గ సభ్యులు, పర్సన్ ఇన్ ఛార్జ్ కమిటీ లు, అడహక్ కమిటీ సంఘానికి ఎన్నికలు జరిపించాలని, కమిటీ పదవి కాలం ముగియుటకు కనీసం 60 రోజుల ముందు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగిసిన ఇతర సహకార సంఘాలూవారి సంబంధిత ఫంక్షనల్ రిజిస్ట్రార్లు, వారి సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ,హైదరాబాద్ వారికి అందజేయాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కొండమల్లేపల్లిలో పోచంపల్లి బ్యాంకు ప్రారంభం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్నటువంటి విష్ణు కాంప్లెక్స్ షాపింగ్‌మాల్ నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పోచంపల్లి కో-ఆపరేటివ్ బ్యాంక్ ను శాఖ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం సీఈఓ సీతా శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో పోచంపల్లి కోపరేటివ్ 10వ బ్యాంకును ప్రారంభించడం జరిగిందని వెయ్యి రూపాయలతో బ్యాంకు ఖాతా ఇవ్వడం జరుగుతుందని డెబిట్ కార్డ్ యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ కరెంట్ అకౌంట్ బంగారంపై రుణాలు వంటివి అనేక సేవలను ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు పాల్గొనగా వారిచేత బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయించి బ్యాంక్ అధికారులు శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దూదిపాల వేణు రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు రాచకొండ మధుసూదన్, కొండమల్లేపల్లి బ్రాంచ్ మేనేజర్ కె. రాజు, టిసిఎస్ రెడ్డి, పాండు నాయక్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-చింతపల్లి

పిడుగు పడి ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చింతపల్లి మండలంలోని బద్దంవారిగూడెం గ్రామానికి చెందిన కొంతం అభిమన్య రెడ్డి తన ఎడ్లను వ్యవసాయ భూమి వద్ద పశువుల పాక కట్టేసి ఉండగా పిడుగు పడి ఎద్దు మృతి చెందిందని, రైతు కన్నీరు పర్వతం అయ్యాడు. ఇట్టి ఎద్దు యొక్క విలువ లక్ష రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. అకాల వర్షానికి పిడుగు పడి నష్టం వాటిల్లితే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని వారు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మిర్యాలగూడ మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ అమర్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం సబ్ స్టేషన్ నందు కొత్త గా 8ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు గాను టిఆర్ఈ సిబ్బంది పని చేయుచున్నందున యాదగిరిపల్లి ఇండస్ట్రియల్ ఏరియా తో పాటు అవంతిపురం, అలగడప, సుబ్బారెడ్డి గూడెం, జాలభాయి తండా, రాయినిపాలెం, బాదలాపురం, ముల్కాలకాల్వ తదితర గ్రామాల్లో సోమవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు గృహ వాణిజ్య వ్యవసాయ పరిశ్రమ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చండూరు



స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి విద్యార్థులు 2005-06పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వసమ్మేళనం చండూరు ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు స్మరించుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులను జ్ఞాపకాలు అందించి, శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు పండిట్ గిరిధర్ రావు, ఇంగ్లీష్ టీచర్ భాస్కర్ రెడ్డి, గణితం ప్రభాకర్,కావేరి, హిందీ పండిట్ శ్రీలక్ష్మి విద్యార్థులు పరమేశ, అశోక్, భాస్కర్, విజయ్ రాజు, రమేష్, వెంకన్న, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖన్విక ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి



- ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ప్రజలు ఖన్విక ఫిజియోథెరపిని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి అన్నారు. కీసర ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఖన్విక ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భుజాలు, మోకాళ్ళ నొప్పులు,మూతి వంకరలు, నడుపు నొప్పి, పక్షవాతం వంటి రుగ్మతల నివారణ కు ఫిజియోథెరపీ విధానం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగారెడ్డి,నూకల మధు సూధన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడిపూడి వెంకటేశ్వర్లు,45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,నూకల వెంకటరెడ్డి,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కీసర విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెల్లవారుజామున రూ.5 లక్షలు చోరీ



నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలోని మెయిన్‌రోడ్డు పై ఉన్న ఓ ఇంటిలో ఆదివారం ఉదయం 7.30 నుండి 8 గంటల ప్రాంతంలో రూ.5 లక్షల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు నార్లపురం శ్రీను తెలిపారు. బాధితుడు నార్లపురం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. తాను మెయిన్ రోడ్ పక్కన హోటల్ నడుపుతున్నానని, రోజు మాదిరిగానే ఉదయం 6 గంటలకు తాను హోటల్‌కు వెళ్లానని, అనంతరం కుటుంబ సభ్యులందరూ హోటల్‌కు వచ్చారని తెలిపారు. సుమారు 8 గంటల సమయంలో తన కుమారుడు ఇంటికి వెళ్లగా ఇంటి తలుపు తాళం గడియ పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయని గుర్తించాడు. బీరువా తాళం పగలగొట్టి తెరిచి ఉందని అందులో ఉండాల్సిన 5 లక్షల రూపాయల నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ మేరకు తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, ఏఎస్ఐ భగవాన్, పోలీస్ సిబ్బంది ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్పొరేట్ స్కూళ్లు.. కళ్లు చెదిరే ఫీజులు !

- నిబంధనలు ఖాతరు చేయకుండా లక్షల్లో వసూళ్లు
- ప్రయివేట్ విద్యాసంస్థల్లో అడ్డూ అదుపు లేని ఫీజులకు
- తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్న యాజమాన్యాలు
- చదువు కొనలేక తల్లిదండ్రులు విలవిల
- ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతం

నవతెలంగాణ-తుంగతుర్తి

త్వరలోనే విద్యాసంస్థలు ప్రారంభం కానున్నయి. దీంతో ప్రయివేటు విద్యాసంస్థల్లో తమ పిల్లలకు విద్యనందించాలనుకునే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలేదనే తల్లిదండ్రుల భావననే పెట్టుబడిగా మలుచుకుంటున్న ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు హద్దూ అదుపూ లేకుండా నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయి. ఒకరు కాన్సెప్ట్, టాలెంట్, టెక్నో, ఐఐటీ అనే విభిన్న పేర్లతో.. ఇంకొకరు ప్రత్యేక సదుపాయాలు,స్పెషల్ క్లాసులు, కంప్యూటర్ శిక్షణ అంటూ వేల రూపాయలను దండుకుంటున్నారు. పాఠశాల ఫీజుతోపాటు బస్సు చార్జీలు అంటూ అదనంగా దోచేస్తున్నారు. ఇంకా పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు, టై బెల్టుల కోసం అంటూ అదనంగా డబ్బులు వసూలు చేస్తూ వ్యాపార కేంద్రాలుగా మారాయి. అయితే ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రతి విద్యా సంవత్సరం ఫీజులు పెంచడానికి తల్లిదండ్రుల ఆలోచనలే కారణమంటూ విమర్శలు వస్తున్నాయి. ప్రయివేట్‌లో అయితే తమ పిల్లలు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందుతారనే భావనలు ఉండటంతో ఇష్టానుసారం ఫీజులు పెంచుతూ పోతున్నారు. పాఠశాలల్లో ఫీజుకు తగ్గ వసతులు ఉన్నాయా? అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా ? లేరా అనే విషయాలపై అసలు దృష్టి సారించడం లేదు.

ఫీజుల నియంత్రణ కమిటీలు ఎక్కడ ?

ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కోసం వేసిన కమిటీలు ఉన్నాయో లేదో ఎవరికీ తెలియదు. ప్రతి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యంతో కలిపి ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి. ఇవి ఎక్కడ ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. వాస్తవానికి ఈ కమిటీ సమావేశమై పరిస్థితులకు అనుకూలంగా ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ మేరకు 2010లో రాష్ట్ర ప్రభుత్వం 91, 92, 93 ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇది కేవలం ఉత్తర్వులకు మాత్రమే పరిమితమైంది. వాస్తవానికి విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల్లో 50శాతం ఉపాధ్యాయుల వేతనాల కోసం ఖర్చు చేయాలి. ఇది కూడా ఎక్కడా అమలు కావడం లేదు. ప్రతి ప్రయివేట్ పాఠశాలలో కూడా 25 శాతం మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి. కానీ ఎక్కడా అమలు కావడం లేదనేది జగమెరిగిన సత్యం.



రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యను ఉచితంగా అందించాలి. ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వహణలో ఉపాధ్యాయుల జీతాలు ఉంటాయి. కాబట్టి ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆయా సంస్థల ఎకౌంట్లు సమగ్రంగా పరిశీలించి సరైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్వహణ ఖర్చులు 15 శాతం మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలి.

2010లో విడుదల చేసిన జీవో నెం.42 ఏం చెబుతోంది..

- డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు.
- ఆటస్థలం తప్పని సరి.
- మున్సిపాల్టీ పరిధిలో పాఠశాలల్లో 1000 చ.మీ, గ్రామీణ, ఇతర ప్రాంతాల్లో 2000 చ.మీ ఆటస్థలం తప్పని సరిగా ఉండాలి.
- పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ఫైర్ సేఫ్టీ తప్పనిసరి.
- ప్రతి పాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి.
- అభం, శుభం తెలియని చిన్నారుల చేతికి రసీదిస్తే జరిమానా

ఫీజుల విషయంలో రాజీ లేదు... అర్హత లేకున్నా విద్యాబోధన

ప్రయివేట్ పాఠశాలల్లో ఇంటర్ డిగ్రీ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకుంటున్నారు. ఇది బయటకు తెలియకుండా ఒకరిద్దరూ అర్హత కలిగిన ఉపాధ్యాయులను, కేరళ టీచర్లను నియమించుకొని వారిచే విద్యా బోధన చేయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డైస్‌లో అర్హత కలిగిన ఉపాధ్యాయుల పేర్లు మాత్రం ఉంటాయి. బోధించేది ఒకరు డైస్‌లో మరొకరు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు డీఈడి, బీఈడితో పాటు టెట్‌లో అర్హత కలిగి ఉండాలి. అడ్మిషన్లు పూర్తయ్యాక పిల్లలకు ఎవరు బోధిస్తున్నారు. అన్న విషయాన్ని తల్లిదండ్రులు కూడా పట్టించుకోవడం లేదు.

విద్యాహక్కు చట్టంపై తల్లిదండ్రులకు అవగాహన అవసరం

కార్పొరేట్,సెమీకార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపూలేకుండా పోతోంది. వీటిని నిరోధించాల్సిన విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతర వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై, ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు: మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య

ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో యూనిఫామ్లు, పాఠ్యపుస్తకాలు, టైబెల్టులు అమ్మరాదని అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే పాఠశాల గుర్తింపు రద్దుచేయడం జరుగుతుందన్నారు.



వెంకన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నకెరెకంటి వెంకన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, హత్యలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో వెంకన్న ఐదవ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపాన్ని ఆమె ఆవిష్కరించారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వెంకన్న దళిత కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి ఎర్రజెండా పట్ల ప్రేమతో అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. చిన్న వయసులో పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా పార్టీ బలోపేతం కోసం అన్నారం గ్రామంలో కృషి చేశాడన్నారు. పార్టీ సమావేశాలు సభలు జయప్రదం కోసం అంకితభావంతో పని చేశాడని కొనియాడారు. అన్నారం గ్రామంలో జరిగిన ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించడంతో ఓర్వలేని ప్రత్యర్థివర్గం దారికాచి బంధువుల ఫంక్షన్‌కి వెళ్లి వస్తున్న వెంకన్నను అతి కిరాతకంగా హతమార్చారన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం)కు పునర్ వైభవం వస్తుందని అక్కస్సుతో హత్య చేయటం దుర్మార్గపు చర్య అన్నారు. ఒక కార్యకర్తను హత్య చేస్తే వందల మంది కార్యకర్తలు పుట్టుకొస్తారని, ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి తరం కాదని వారు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పేద వర్గాల పట్ల నిలబడటమే వెంకన్నకు నిజమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీను, వీరబోయిన రవి, రాములు, వెంకన్న తల్లిదండ్రులు బిక్షం, లక్ష్మమ్మ గ్రామ కార్యదర్శి ఐతబోయిన సత్యం, వెంకన్న, తారమ్మ, నరసయ్య, మట్టయ్య, లింగయ్య, సతీష్, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనాజీపురం మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మరియు ఇంటర్‌లో ఖాళీ సీట్లను భర్తీ చేయుటకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, ఆసక్తిగల వారు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి ప్రమీల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా దరఖాస్తుకు ఈ నెల 6వ తారీఖు చివరి తేదీ అని ఆమె తెలిపారు. విశాలమైన పాఠశాల భవనంలో కార్పొరేట్ స్థాయిలో అన్ని అత్యుత్తమ సదుపాయాలు కలిగి, ఉత్తమ ఉపాధ్యాయులతో ఉత్తమ బోధనను అందించడంతో ప్రతి సంవత్సరము 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని, అలాగే ఎన్ఎంఎంఎస్ మరియు ఎన్టిఎస్ఈ లాంటి పోటీ పరీక్షలకై ప్రతి సంవత్సరం విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మరియు పాఠశాల విద్యార్థి, విద్యార్థినులకై ఎన్సిసి(నేషనల్ కాడెట్ క్రాప్స్) కలదని అన్నారు. ఇతర వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ 2005-06 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గత 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు పాఠశాలలో చదువుకున్న రోజులను మరుపురాని విషయాలను గుర్తు చేసుకుని ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా నాటి ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ మాట్లాడుతూ తొగర్రాయి పాఠశాలలో చదువుకొని నేడు ఉన్నత స్థానాల్లో ఉండడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్న చదువుకున్న పాఠశాలను విద్యార్థులు నేర్పిన గురువులను విస్మరించవద్దన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్, ఉపాధ్యాయులు జి రాజు, ఏడుకొండలు, శ్రీనివాసరావు, తిరుపయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. నాగరాజు, సరిత ,నాగేంద్ర, రమ్య ధనలక్ష్మి, సునీత, స్వాతి, రాధిక, భార్గవి, ఉపేంద్రమ్మ లక్ష్మీ, కళ్యాణి, విజయలక్ష్మి, నరేష్, కిషోర్, వెంకటేశ్వర్లు ,వెంకటేష్ ,కార్తీక్ ,వీరబాబు, రామ్ గోపాల్, శంకర్, ఉపేందర్, కిరణ్, చంద్రశేఖర్, సత్యనారాయణ, దామోదర్ ,రాంగోపాల్ ,కిరణ్, సురేష్, లిక్కి సతీష్ పాల్గొన్నారు.

'అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు'



నవతెలంగాణ-చింతలపాలెం

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ సురేందర్ రెడ్డి హెచ్చ రించారు. మండల పరిధిలో కృష్ణపట్టే గ్రామ ప్రాంతాల నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసి డంపింగ్ చేసి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం తాసిల్దార్ పరిశీలించారు. మండల పరిధిలోని చింత్రియాల రెవెన్యూ గ్రామంలో పర్యటించి అక్కడ నిల్వ చేసిన సుమారు 80 టక్కుల ఇసుకను సీజ్ చేసి, పంచాయతీ కార్యదర్శి రామ కృష్ణకు హ్యాండోవర్ చేశార న్నారు. ఇసుక అక్ర మంగా తరలించిన వారిపై నిఘా పెంచాలని పోలీస్ శాఖను ఆదేశించి, అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

అమరుల త్యాగం ఎన్నటికీ మరువం

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ఆవరణలో ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద ఘనంగా కలెక్టర్, ఎస్పి, అదనపు కలెక్టర్లు నివాళులర్పించారు. తెలంగాణ జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 86,498 మంది విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందిస్తున్నాని అదేవిదంగా పాఠశాలలు పున ప్రారంభం ముందే నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, ట్రైనీ ఎఎస్పీ రాజీవ్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత, సిఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్‌డిఓ వేణు మాధవ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, జిల్లా కార్యదర్శులు సలిగంటి శ్రీనివాస్, సంద్యాల సైదులు, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి తోనకునూరి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు నూకల శైలేందర్, మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరు ఆధ్వర్యంలో స్థానిక ధర్మ భిక్షం భవన్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి,పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు,గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్,ఎండి పాషా, దంతాల పద్మ రేఖ, పెంద్రకృష్ణ, దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్, మల్లికార్జున్, బూర సైదులు, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, కిట్టు, నవీన్, రెడీమల శీను, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జ్ ఫర్విన్ కౌసర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చామల రమణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ భగవాన్, సింగిల్ విండో కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, పశు వైద్యశాలలో డాక్టర్ రవి ప్రసాద్, ఏరియా హాస్పిటల్ లో సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ జగ్గు నాయక్, ఎస్ టిఓ కార్యాలయంలో ఎస్‌టిఓ విద్యాసాగర్, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏఈ రాము, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ రింగు కృష్ణ, డిఆర్‌డిఏ కార్యాలయంలో ఏపీఎం నరసయ్య, నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మేనేజర్ శ్రావణ్ కుమార్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు యాకయ్య, సంధ్యారాణి, వెలుగు రమేష్,, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ శ్యామలత, నీలారాణి, ఉమా, శేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలల్లో గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తాటికొండ సీతయ్య, బిజెపి కార్యాలయంలో గాజుల మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.

మండల పరిధిలోని అన్నారం పంచాయతీలో కార్యదర్శి దుండి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర కుంచాల శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ ఉమ, కళమ్మ, భాగ్యమ్మ, కారోబార్ మంగళపెల్లి అనిల్, పాలబిందెల జానయ్య గుండాల శివ, గ్రామపంచాయతీ సిబ్బంది అసానాబాద సత్యనారాయణ, బోసు, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: ఆదివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, వేములకొండ పద్మ పార్టీ నాయకులు చింతమల్ల



సూర్యాపేట కలెక్టరేట్..

రమేష్, వీరన్న నాయక్, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జాటోతు మకట్ లాల్, గాజుల రాంబాయమ్మ, పోలబోయిన నర్సయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారై బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో లండన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి లండన్ నగరంలోని టావిస్టాక్ స్క్వేర్ వద్ద తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి, అధికార ప్రతినిధులు రవి రేటినేని, రవి ప్రదీప్ పులుసు, లండన్ ఇంచార్జీ సురేష్ బుడగం, కోశాధికారి సతీశ్ గొట్టిముక్కుల, సెక్రటరీ సత్య చిలుముల , బోనగిరి నవీన్ ,ప్రశాంత్ మామిడాల,లండన్ బిఆర్ఎస్ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఏలుగూరి పాండు గౌడ్ ఉద్యమకారులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాసర్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కంభంపాటి జానయ్య గౌడ్ , సంయుక్త కార్యదర్శి షేక్ సలీం, తెలంగాణ ఉద్యమకారులు ధర్మార్జున్, ఆకుల లవకుశ, తహర్ పాషా, అనిల్ రెడ్డి, డేవిడ్ కుమార్, రమా కిరణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాసు,కౌన్సిలర్లు అంగిరేకుల రాజశ్రీ నాగార్జున, నిమ్మల స్రవంతి, పల్స మహాలక్ష్మి మల్సూర్, మడిపల్లి విక్రమ్, తాయెర్, చింతల పాటి భరత్ మహాజన్,వెలుగు వెంకన్న, సుంకరి అరుణ రమేష్,స్వరూప రాణి, మాజీ కౌన్సిలర్ లు అనంతుల మల్లీశ్వరి, పాండు రంగాచారి, మున్సిపల్ అధికారులు డిఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టరు సారగండ్ల శ్రీనివాస్, అర్ఓ. జానేశ్వరి, ఎండీ.గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట..

అర్వపల్లి : మండలంలో రాష్ట్రావిర్భావ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంది రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, తహసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎస్ కే యాకూబ్, పిఎసిఎస్ కార్యాలయంలో సీఈఓ రామస్వామి వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో శశిధర్ రెడ్డి పశువైద్యాధి కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ కార్యాలయంలో విద్యుత్ కార్యాలయంలో శ్రీకాంత్, సర్ఫ్ కార్యాలయంలో మంజుల జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ ఆరే కరుణాకర్, జలంధర్, నరసింహ రాజు సూపర్డెంట్ ఏపీఎం మల్లేష్ ఏపీఓ ఉపేందర్ టెక్నాల సిబ్బంది వివిధ ప్రభుత్వ కార్యాలయం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలో ఆదివారం రాష్ట్రావిర్భావ వేడుకలను మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్ మండల తాసిల్దార్ గ్రంథాలయం, జడ్పిహెచ్ఎస్, గ్రామపంచాయతీ, పాల కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెటర్నరీ ఆరోగ్య కేంద్రం వ్యవసాయ కార్యాలయం తదితర కార్యాలయాలలో త్రివర్ణ పతాక జెండాను అధికారులు ఎగరవేశారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో జెండాలను ఎగరవేశారు.

కోదారూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ అశోక్ పథకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డిఓ సిహెచ్ సూర్య నారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు పబ్లిక్ క్లబ్ ఆవరణలో పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కత్రం సీతా రామిరెడ్డి, సట్టు నాగేశ్వరరావు, హరిబాబు, వల్లూరి రామిరెడ్డితో పాటు మరి కొంత మందిని ఘనంగా సన్మానించారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలోని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముత్యాలు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్ రాంబాబు, చంద్రమౌళి ఎంపీటీసీ చీకూరి రాజారావు, అసిడినబి, చింతకాయల మల్లయ్య, శ్రీనివాసరావు, త్వరగా నరసింహారావు, రాజశేఖర్, వసంత్, రాము, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జున రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ చరమందరాజు, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ గెల్లి అర్చన రవి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గూడెం శ్రీనివాస్ మరియు తదితర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం నందు ఆవిర్భావ దినోత్సవాలను జెండా ఆవిష్కరించారు.

మునగాల :మండల పరధిలోని వివిధ గ్రామాల్లో ఆ దివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎలక బిందు నరేందర్‌రెడ్డి, తాహశీల్దారు కార్యాలయంలో తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్, జడ్పిటిసి సభ్యులు దేశిరెడ్డి జ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య,ఎంపీటీసీ లు కాసర్ల కల్పన, వుప్పుల రజిత జానికిరెడ్డి, రెవిన్యూ అధికారి రాధారెడ్డి, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి భూ పాల్ రెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై పెరిక రవీందర్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణ సందీప్, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం అజయ్ నాయక్, మానవ వనరుల కార్యాలయంలో నకరికంటి రవి, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీవో రవి, బాణాల శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకటరత్నం, డిప్యూటీ తహసిల్దార్ లాలు నాయక్, ఆర్ఐ సుందరి మట్టయ్య డైద స్వప్న, ఆయా కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను ఆదివారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించిన సందర్భంగా మండలం నుండి తెలంగాణ ఉద్యమకారులు కొల్లు కృష్ణా రెడ్డి, తండు నాగరాజు, జనార్దన్, జాటో తు శ్రీను నాయక్‌లు నుండి తరలివెళ్ళారు.

మద్దిరాల: మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పి మధు నాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అమీన్ సింగ్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వికాస్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల ఆవిలమల్లు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్, మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగయ్య, వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ గౌడ్, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాల బిందెల శ్రీనివాస్, బరపటి ఉపేందర్, మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ ,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: రాష్ట్రావిర్భావ సందర్భంగా మండలంలోని పోలీసు స్టేషన్‌లో ఎస్సై సైదిరెడ్డి, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ రియాజూ, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ రంగాచారి, ఆయా గ్రామపంచాయతీలలో ఇంచార్జీ అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల ప్రజా పరిషత్తు అదికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రెవిన్యూ అధికారులు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com

పేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల లక్ష్మయ్య ఇటీవలకాలంలో అనారోగ్యంతో మృతి చెందారు.వీరిది నిరుపేదకుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న పవన్‌సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ ఆర్థికసాయంగా రూ.5వేలు పంపించగా .



ఆదివారం లక్ష్మయ్య దశదినకర్మ కు హాజరైన బాకీ వెంకన్న మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా బీసీ సంఘం నేత బొల్లెపల్లి స్వామిగౌడ్ పంపించిన 25కేజీల బియ్యాన్ని అందజేశారు.ఆయన వెంట తలపాక మహేష్, మందుల మల్లేష్, మందుల నాగరాజు, శేఖర్, శ్రీకాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

నాభిశిల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రథమ నాభిశిల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో మహబూబ్ నగర్ ఎస్పీ సుధీర్, ఆర్కే ఖాన్, ఏసీపీ జోగుల నర్సయ్య, ఏఎస్పీ జోగుల చెన్నయ్య మండల వ్యవసాయఅధికారి పద్మజ ఉన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సింహారెడ్డి, జెల్లా వెంకటేష్, రామిణి రమేష్, ఎండి అక్రమ్, గోదాసు విజయభాస్కర్, సాల్వేర్ లింగం, నీల ఐలయ్య, నవీన్‌కుమార్ ఉన్నారు.

మండలంలోని మునిపంపుల గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి వార్షికోత్సవంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి, అయ్యాడపు నర్సిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు లేచిపోయిన ఇంటి పైకప్పు రేకులు, విరిగిపోయిన 11 కేవీ పోల్స్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈదురుగాలులతో ఇంటిపైకప్పు రేకులు లేచిపోయిన సంఘటన మండలపరిధిలోని బీఎం తిమ్మాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షం కురవడంతో తిమ్మాపురం గ్రామానికి చెందిన తోటకూరి మల్లయ్య ఇంటికి పై కప్పు రేకులు పూర్తిగా లేచిపోయాయి. మరో ఇంటి పైకప్పు మీద పడడం జరిగింది. తోటకూరి మల్లయ్య సొంత షాపులో సుధాకర్ కిరాయికి అంటున్నాడు. అతనికి సంబంధించి కెమెరా రెండు కంప్యూటర్లు,ఫర్నీచర్, ప్రింటర్లు పూర్తిగా వర్షానికి తడిసిపోయాయి.సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామ ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తిమ్మాపురం గ్రామం బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతుందని, వేరే చోట్ల ఇండ్ల నిర్మాణ కోసం హుస్నాబాద్‌లో స్థలం కేటాయించినప్పటికీ, ఇండ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి హుస్నాబాద్ లో ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



వీరవెల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ 11కేవీ లైన్ తెగిపోయింది

భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో ఎంపీటీసీ కంచి లలితామల్లయ్య బావి దగ్గరికి వెళ్లే 11 కేవీలైన్ తెగిపోవడంతో రెండు విద్యుత్ స్తంభాలు కింద పడ్డాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా వెంటనే రైతులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ స్విచ్ ఆఫ్ చేశారు. ఆ ప్రాంతం కనెక్షన్ తొలగించారు. అదే గ్రామంలో రేగు మల్లేశానికి సంబంధించిన పశువుల కోసం పూర్తిగా గాలికి కొట్టుకుపోయింది. రేకులు కొట్టుకపోవడంతో అతనికి ఆస్తినష్టం వాటిల్లింది.ప్రభుత్వం ఈదురు గాలులతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.

గ్రామశాఖ అధ్యక్షుని అనుమతితోనే కాంగ్రెస్‌లో చేరాలి

నవతెలంగాణ-మోత్కూరు

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని అనుమతితోనే కాంగ్రెస్‌లో చేరాలని, అధ్యక్షుని అనుమతి లేకుండా చేరితే ఆ చేరిక చెల్లదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాలసత్యనారాయణ అన్నారు.ఆదివారం మున్సిపల్‌కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తియ్యిందని నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు.సోనియా గాంధీకి తెలంగాణతో సంబంధం ఏమిటని కొంతమంది నాయకులు మాట్లాడడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. తెలంగాణ కోసంఅన్ని వర్గాల ప్రజలు చేస్తున్న ఉద్యమం చూసి చలించిపోయి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేసి చూపించారని తెలిపారు. రైతులందరికీ రైతుబంధు పడిందని తెలిపారు.రైతుబంధు ఇవ్వలేరని ప్రచారం చేసి ఎంపీ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదన్నారు.ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు సాధిస్తుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ ,నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, మందుల సురేష్,నాగార్జున్‌రెడ్డి, బుంగపట్ల యాకయ్య,కోమటి జనార్ధన్, కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు.

పల్లెర్ల భిక్షపతి అకాల మృతి ప్రజాఉద్యమాలకు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కామ్రేడ్ పల్లెర్ల బిక్షపతి అకాల మృతి ప్రజా ఉద్యమాలకు, పోరాటాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ అన్నారు. ఆదివారం భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పల్లెర్ల భిక్షపతి (ధర్మభిక్షం) అకాల మృతికి సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటించి వారి పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ భిక్షపతి విద్యార్థిదశలో కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితులై విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐలో చేరి అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు.యువజన నాయకుడిగా నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలపై నిర్వహించిన అనేక పోరాటాలలో ముందున్నారని తెలిపారు.పార్టీ సభ్యుడిగా భువనగిరి,మండల నాయకుడిగా అనేక కూలీ,భూమి పోరాటాలకు నాయకత్వం వహించి గ్రామంలో మండలంలో కూలీ పోరాటాలు నిర్వహించి కూలీ రేట్లు పెరగడానికి తమ పాత్ర పోషించారన్నారు. గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు నూతన పాసుబుక్కులు సాధించడంలో, చెరువుశిఖం భూములను కాపాడడంలో భిక్షపతి పాత్ర చాలా కీలకమని తెలిపారు.సామాజిక ఉద్యమాలలో, మండల, గ్రామ సమగ్ర అభివృద్ధికి జరిగిన పోరాటాలలో తన పాత్ర గొప్పదన్నారు.ఆయన జీవితాంతం ఎర్రజెండా చేతబట్టి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపినాడని, క్రమశిక్షణతో సమ సమాజంకోసం,దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం కష్టజీవుల రాజ్యం కోసం సీపీఐ(ఎం) నాయకత్వంలో అనేక పోరాటాలలో ముందుండి పని చేశారని తెలిపారు.ఆయన మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాలనర్సింహ, భువనగిరి పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, సంగీత డైరెక్టర్, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు మద్దూరి ఐలయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొల్లెపల్లి కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, కొండా అశోక్, అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు పాండాలమైసయ్య, చీమలకొండూరు శాఖ కార్యదర్శి బొడ అంజనేయులు, ముస్యలపల్లి శాఖ కార్యదర్శి కల్లెంలక్ష్మీనరసయ్య, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, గ్రామ శాఖ సభ్యులు వడ్డబోయిన వెంకటేష్, పల్లెర్ల వినోద్, రాగుల పోశయ్య, రాగుల కిష్టయ్య, బలిత రాజు, జిల్లాపల్లి నవీన్, పద్మసరిత పాల్గొన్నారు.

జెండా ఎగరని తండాబడులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని రాచకొండ,ఐదు దోనాలతండా, బోటిమీది తండాలతో పాటు పలు తండాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎగురవేయాల్సిన జెండాలు ఎగరవేయలేదని పలువురు గిరిజనులు ఆరోపించారు.మండల విద్యాధికారే తనవాడు జెండా ఎగుర వేయకపోతే ఏమైతదిలే అనే ధీమాలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నట్టుంది.గిరిజనతండాలో పనిచేసే ఉపాధ్యాయుల వద్ద విద్యాధికారి లోపాయి కారిగా ఒప్పందాల మూలంగానే ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను ప్రక్షాళన చేయాలని వేల కోట్ల నిధులతో మారుమూల తండాల్లో కూడా మూతబడిన బడులను తెరిచి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.అమ్మ ఆదర్శకమిటీలను నియమించి లక్షల రూపాయలు వెచ్చించి వాటికి మరమ్మతులు చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పజెప్పి ఎందుకు కృషి చేస్తున్నారు.ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నీరు గార్చే విధంగా గిరిజన తండాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు 44 మంది విద్యార్థులతో కళకళలాడిన రాచకొండ పాఠశాల ఉపాధ్యాయుని నిర్లక్ష్యం వల్ల పిల్లలు లేక మూత పడింది. మూతపడిన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునికి ఎంఈఓ తన సమీప బంధువు అయినందున నెలకు లక్షకు పైగా జీతం చెల్లిస్తూనే ఉన్నారు. బోటిమీది తండా లో పనిచేసే ఉపాధ్యాయురాలిని అక్రమ డిప్యూటేషన్ చేయడం ద్వారా ఆ పాఠశాల మూతపడింది.పాఠశాల మూతపడడానికి ప్రధాన కారణం ఎంఈఓనే అని ఆ తండా గిరిజనులు ఆరోపిస్తున్నారు.దొనాలతండాలో పనిచేసే ఉపాధ్యాయుడు సరిగ్గా విధులకు రాకపోయినా మందలించిన పాపాన పోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి అలసత్వం వల్లనే గిరిజన తండాల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఇష్ట రాజ్యాంగ వహరిస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వాన్ని బంధనలు పాటించని ఉపాధ్యాయులు, ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

అభివృద్ధి పథంలో మనమందరం భాగస్వామ్యమవుదాం

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

అభివృద్ధి పథంలో మనందరం భాగస్వామ్యులవుదామని కలెక్టరు హనుమంత్ కే జెండగే అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు భువవగిరి పట్టణంలోని అమరవీరుల స్మారకస్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరములు పూర్తి చేసుకొని పదకొండవ సంవత్సరములో అడుగు పెడుతున్న ఈ శుభ సందర్భమున జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన ప్రజాప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ నా హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర్యానికి ముందు నుంచే తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ. మన తెలంగాణ మహాకవి దాశరధి కీర్తించినట్లుగా 'నా తెలంగాణ కోటి



యాదగిరిగుట్టలో...

రతనాల వీణ' ఎందరో త్యాగధనులు, ఎన్నో వనరులు, మరెంతో చారిత్రక సంపద మన వారసత్వం,స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా తేది జూన్ 2, 2014 న ఆవిర్భవించిందన్నారు.. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో ఓటు వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు అయ్యిందని, ఈ సందర్భంగా ప్రజలందరికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నానన్నారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి, పోలీసుయంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీ చైర్మెన్‌సందీప్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపుకలెక్టరు పి.బెన్‌షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ బికూనాయక్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, కుడుదల నగేశ్, ఎంపీపీలు నరాల నిర్మల, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపైన ఏర్పాటుచేసిన జెండాను ఈవో ఏ భాస్కరరావు ఆవిష్కరించారు.మున్సిపల్ కార్యాలయంలో జెండాను కమిషనర్ అజయ్‌కూమార్ ఆవిష్కరించారు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది .ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మోత్కూర్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రచ్చ కల్పనా లక్ష్మీనరసింహారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి త్రివర్ణపతాకాలను ఏగరవేశారు. మండలంలోని వివిధగ్రామాలలో,గ్రామపంచాయతీ కార్యాలయాలతో వద్ద గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.పనకబండ,రాగిగిబావి గ్రామాలలో తహసీల్దార్ రాంప్రసాద్,



భువనగిరిలో..

దాచారం గ్రామములో ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, అనాజిపురం గ్రామంలో ప్రత్యేక అధికారిని జాతీయ పతాకాలను ఎగరవేశారు.

ఆలేరుటౌన్: ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత ఆదివారం తెలంగాణ భవన్‌లో, రాష్ట్ర అవతరణ దినోత్సవం జెండా ఆవిష్కరణలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం కొరకు పనిచేసిన ఉద్యమకారుల ఫొటో ఎగ్జిబిషన్ ఘట్టాలను తిలకించారు. స్వరాష్ట్ర ఉద్యమ పోరాటంలో భాగంగా కేసీఆర్‌తో, ఇతర ఉద్యమ నేతలతో కలిసి పనిచేసిన గత స్మృతులను నెమరేసుకున్నారు.గత స్మృతులు,అనుభూతులను సహచర ఉద్యమ నాయకులతో కలిసి పంచుకున్నారు.

అదేవిధంగా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ కోసం అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంపల విజయ్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం

రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య

అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర



మోత్కూరులో...

ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద దశాబ్దం కావస్తున్న సందర్భాన్ని



ఆలేరులో..

పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ స్వరాష్ట్ర కలను సర్థకం చేసిన ఘనత తల్లి సోనియాగాంధీదేనని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తుడుచుకుపెట్టుకుపోయిన మడిమ తిప్పలేదని.. మాట తప్పలేదన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, కె వెంకటరాజు, మాజీ సర్పంచులు ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, నాయకులు కానుగు బాలరాజు, ఎమ్మెస్ విజయ్ కుమార్, తుంగ కుమార్,బీజాని భాస్కర్,కందగట్ల నరేందర్, బిమగాని హరిబాబు, కుల సిద్ధులు ,కూల నరసింహులు, చెకిలం శ్రీనివాసు,ముదిగొండ శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపతు,అంగడి ఆంజనేయులు, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లాల్ బహదూర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూస బాలమణి నరసింహ, ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఖదీర్, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులసంఘం భవనంలో అధ్యక్షులు గంగుల రామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికిరెడ్డి మల్లారెడ్డి నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, ఎంపీటీసీలు ఎండి రెహాన్, గోగు పద్మ సత్తయ్య, మాదూరి జ్యోతి రామచందర్‌రావు, బడుగు రమేష్, గొరిగె నరసింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుత్తానర్సింహారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు తాటికొండ సూర్యనారాయణ, గోదాసుఅంజయ్య, గోవర్ధనాచారి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ : భువనగిరి పట్టణ కేంద్రంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో త్రివర్ణపతాకాన్ని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా తెలంగాణ అమరవీరులకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, వైస్‌చైర్మెన్ మాయ దశరథ కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, దిడ్డికాడి భగత్, అందెశంకర్, ఈరపాక నర్సింహ, పడిగెల రేణుక ప్రదీప్, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, బానోత్ వెంకట్‌నాయక్, కైరం కొండ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు రాచమల్ల రమేష్,ఇట్టబోయిన సబిత, తాడూరి భిక్షపతి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా ,మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాయ దశరథ,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, నర్ల నర్సింగరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,పల్లెపాటి వేణు, కౌన్సిలర్ ఉదయగిరి, విజయ్, రాళ్లబండి కృష్ణ చారి, నగేష్, మల్లిక, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, కల్లూరి జహంగీర్, మంగు నర్సింహారావు పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం ముందు ఆర్డీఓ శేఖర్‌రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మండల వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, కాంగ్రెస్ కార్యాలయం ముందు జీంద్రు అంజిరెడ్డి, టీడీపీ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, ప్రభుత్వ విద్యాసంస్థల ముందు ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు మున్సిపల్ సిబ్బందికి ప్రశంసాపత్రాలతోపాటు దుస్తులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, సందగల్ల విజయ, కామిశెట్టి శైలజ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, కాంగ్రెస్ బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, టీడీపీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, సుంకరి జంగయ్యగౌడ్, నల్ల పర్వతాలు పాల్గొన్నారు.

భువనగిరి: జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తెలంగాణ రాష్ట్ర ప్రార్ధన గీతాన్ని ఆలపించారు. తదుపరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. జయ, కార్యదర్శి కె. కృష్ణ,



ఆలేరులో..

సీనియర్ న్యాయవాదులు రాష్ట్ర సాధనకు చేసిన కృషిని అమరులు అయినవారిని స్మరించుకొని అందరిచే జేజేలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులకు, న్యాయవాదులు పి.బాలకృష్ణారెడ్డి, నాగరం అంజయ్య, వి.



భువనగిరిలో..

భాస్కర్ రెడ్డి, బి.వెంకటేశం, గోదా వెంకటేశ్వర్లు, పి.శ్రీధర్, కె.జయ, పి.రాంరెడ్డి, ఐ. కృష్ణయ్య, జి. శంకర్, ఆకుల మల్లేష్ , జి. శ్రీనివాస్, శివకిరణ్, కె. యాదయ్య, సురేష్, కె. కృష్ణ, రజని, కె.జయ, ఎస్. శంకర్, హమీద్, రవీందర్ మరియు జిల్లా కోర్టు ఎ. ఒ. రామకోటి, సిబ్బంది కె.వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ సన్మానించారు.

అమరుల త్యాగాలను మరువలేం
ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో అమరుల త్యాగాలని మరువలేమని, కాంగ్రెస్‌తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటన వచ్చిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం స్థానిక రైతు బజార్ వద్ద ఉన్న అమరవీరుల మారక స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు సోమయ్య, కొండల్‌రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో



చౌటుప్పల్‌లో..

భువనగిరి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నాటి ఉద్యమకారులను ఘనంగా సన్మానించి, నాటి ఉద్యమ సమయంలో జరిగిన అనేక సంఘటనలను గుర్తు చేసుకున్నారు.అమరవీరులకు నివాళులర్పించారు.టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ మెరుగు మధు, తెలంగాణ అమరవీరుల స్తూపం కమిటీ కన్వీనర్ మాటూరు అశోక్ ఆధ్వర్యంలో పలువుర్ని వేర్వేరుగా సన్మానించారు. నాటి ఉద్యమకారులను శెట్టి బాలయ్య యాదవ్, బట్టు రామచంద్రయ్య, బాలేశ్వర్, సింగనమైన మల్లేశం, తుంగతుర్తి రంగారావు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ఎండి ఇమ్రాన్, కొత్త బాలరాజు, శోభన్‌బాబు, పాత్రికేయులు జీవీ శ్రీనివాస్, యంబ నర్సింహులు, ఎండి ఖాజా భాయ్ ,ఎర్ర జాన్సన్, గొట్టం ఉపేందర్ రెడ్డి, పున్న శ్రీకాంత్, కందుకూరి సోమయ్య, జాకీర్ హుస్సేన్, ఎర్ర సత్యం, బానోతు బాలన్, కొడారి వెంకటేష్, బానోతు దేవానాయక్, చల్లగురుగుల రఘుబాబు, మరిపెళ్లి శ్రీనివాస్, దబ్బేటి వేణు, రాయగిరి శంకర్‌కి ఘనంగా సన్మానించి, అమరులకు నివాళులర్పించారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అమరులు వీరులు చేసిన ప్రాణ త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం ఢిల్లీలో పోరాటం చేసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు నియోజకవర్గ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, చౌటుప్పల్ జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు నెట్టు శ్రీకాంత్ తదితరులు రాజగోపాల్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల త్యాగాలు సోనియా గాంధీ నిర్ణయంతో ఏర్పడ్డదన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమరుల ప్రజల ఆకాంక్షలను విస్మరించిందని చెప్పారు.కేసీఆర్ కుటుంబంలో బంది అయిన తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని ప్రజలు మెచ్చేపాలన చేస్తామని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-మఠంపల్లి

నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని తహశీల్దార్ మంగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన డీలర్లకు అవగాహన కల్పించారు. విత్తనాలు అమ్మేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రిజిస్టర్ల మెయింటెనెన్స్‌పై సూచనలు ఇచ్చారు. రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని, కృత్రిమకొరత కల్పించవద్దన్నారు. రైతులు అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా కొనుగోలు రసీదును తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎస్ ఐ రామాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు భవన్, శ్రావ్య,ఆర్ ఐ గిరి ప్రసాద్, విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నాంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ లచ్చిరెడ్డి, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారిని విజయశ్రీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి(రాజు), సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, పానుగంటి వెంకటయ్య, ఎదుల్ల రాములు, గాదపాక రమేష్, ఈద శేఖర్, సుధాకర్ రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, స్థానిక పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ పంచాయతీలు, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం లలిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీరబాబు, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ దాసయ్య, పీఏసీఎస్ కార్యాలయంలో ఛైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వర్కాల మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు జాటావత్ రావినాయక్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, ఎంపీటిసి పులిమాల కృష్ణారావు, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య మాజీ మార్కెట్ ఛైర్మెన్ నడ్డి లక్షయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మిర్యాలగూడ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రంలోని మిర్యాలగూడలో ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ జి శ్రీనివాసరావు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ తిరునగర్ భార్గవ్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరిబాబు జాతీయ జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎన్నో పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆర్డీవో కోరారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీను ఆధ్వర్యంలో స్థానిక విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్పీ కార్యాలయంలో ఎస్ఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రావు, వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగత నాయక్, నిమ్మల ఇందిరా, రమేష్ జి, ఆలిండియా బంజారా సేవ సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్, ఆదాసు విక్రమ్, చంద్రమౌళి, వల్లభ రెడ్డి, జానకి రెడ్డి ఉన్నారు.

ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కమలా నెహ్రూ ప్రభుత్వ ఆస్పత్రిలో ధర్మ రక్షా ఫౌండేషన్ ప్రెసిడెంట్ అనుముల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో 100 మంది రోగులకు పండ్లు, బిస్కెట్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆస్పత్రి సూపరింటెండెంట్ భాను ప్రసాద్, ఆర్ఎంఓ చక్రవర్తి మరియూ సామాజికవేత్త మిట్టపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు కమ్మంపాటి కృష్ణ,రామదాసు ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు చెన్నం గంగ , కార్యదర్శి లు చింతకాయల అంజి, కొమ్ము హరికుమార్, సహ కార్యదర్శి లు మేదరి సైదులు, బండారి విజయ్, ట్రెజరర్ అయితరాజు నాగరాజు, సభ్యులు చింత వినోద్ రెడ్డి, మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిసాగర్ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఆదివారం మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ యాదగిరి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నారాయణ రెడ్డి ,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపి ఆంగోత్ భగవాన్ నాయక్, పశువైద్యశాలలో పశువైద్యాదికారి డాక్టర్ కేశవ్ అజ్మీర ,గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక అధికారి నాగమణి, కెజిబివిలో ఎస్ఓ కవిత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జానకి రాములు ,ఎస్టీ హాస్టల్ లో వార్డెన్ లక్ష్మారెడ్డి జెండా ఆవిష్కరణలు నిర్వహించారు, ఈకార్యక్రమంలో ఎంపీటిసిలు పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, రామ నర్సమ్మ ఆయా కార్యాలయాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో, ఆయా గ్రామాలలో అధికారులు ప్రజలు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల ఆత్మ బలిదానాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రాంరెడ్డి, వేణు, ఈవో వీరబాబు, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక సహకార సంఘం, గ్రామపంచాయతీ, పోలీస్ స్టేషన్, వివిధ పార్టీల కార్యాలయాల్లో, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఎంతోమంది బలిదానాల వల్ల, సకల జనుల సమ్మె వల్ల సాధించు కోన్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన శశిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు సాంబమూర్తి ,రావు ఎల్లారెడ్డి, వినోద్ ,శ్రవణ్, కుమార్, పుట్టల శ్రీను, మహేందర్ రెడ్డి, నితిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు తిరుమలగిరి పట్టణంలో మరియు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు, అధికారులు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సుధా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజర్, పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ పథకావిష్కరణ గావించి తెలంగాణ సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేసిడి సరళ యాదవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కుదురుపాక శ్రీలత రాములు, జితేందర్ రెడ్డి,పత్తే పురం సరిత, చిరబోయిన హనుమంతు, గిల కత్తుల ప్రియలత రామ్ గౌడ్, నాయకులు మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, జెడ్పిటిసి దూపటి అంజలి రవీందర్,మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడేపు సురేందర్, కౌన్సిలర్ నరోత్తం రెడ్డి,నాయకులు షకీల్, కందుకూరి బాబు, బర్ల వెంకన్న, త్రిశూల్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు నిర్వహించారు సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ జెక్కి పరమేష్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై జె సైదులు, మండల విద్యా విద్యా అధికారి కార్యాలయంలో ఎంఈఓ రాములు నాయక్, పశు వైద్యశాలలో డాక్టర్ రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని అశ్రితారెడ్డి , బిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్‌తో పాటు అన్ని గ్రామపంచాయతీ ఆవరణంలో అయితే కార్యదర్శులు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి ఎంపీడీవో సునీత ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి గార్దుల రజిత లింగరాజు చురకంటి జానమ్మ మాజీ సర్పంచులు వివిధ పార్టీల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

నేడు అనంతరామ శర్మ సంతాప సభ

- హాజరుకానున్న సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి
- కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ సంతాపసభ జూన్ 3 సోమవారం ఉదయం 10 గంటలకు కట్టంగూరు మండలం పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు.ఈ సంతాపసభకు ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తదితర ముఖ్య నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ సంతాప సభకు ఉమ్మడి జిల్లా, మండల నాయకులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆ సంఘం భవనంలో తెలంగాణ ఉద్యమం సందర్భంగా జైలు జీవనం పొందిన పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.తొలి విడత, మలి విడత తెలంగాణ ఉద్యమంలో అసలు బాసిన పెన్షనర్లకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జైలుజీవనం పొందిన పెన్షనర్లు, పదవి విరమణ పొందిన పోతుల మల్లయ్య, కందాల శ్రీకాంత్‌రెడ్డి, పోతుల వెంకటనారాయణ, కందుల సోమయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పసల మరియదాసు, ప్రతినిధులు ఏ నరసింహారెడ్డి, బాదిని లింగయ్య, వంటల రామలింగం, ప్రభాకర్, జంగయ్య, యాదగిరి, ప్రచారకార్యదర్శి శివకోటి ఆంజనేయులు పాల్గొన్నారు.



తెలుగుదేశంపార్టీ ఒక మహావృక్షం

- టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింహులు

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలుగుదేశంపార్టీ ఒక మహా వృక్షమని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు.ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణాచారి తెలుగుదేశంపార్టీ జెండావిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా బడుగు లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మయ్యను పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు రాంకోటినాయుడు, ఎమ్‌డి.షరీఫ్, పార్వతమ్మ, వెంకన్న, గడ్డం కృష్ణయ్య, ఆంథోని, వర్కాల వెంకటేశంగౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్యగౌడ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, తడక కోటేశ్వర్, గోవిందాచారి, గుర్రం నర్సింహా, నూనె వెంకటేశం, బోదుల గణేశ్ పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం స్థానిక భక్తులకు అంతరాలయ దర్శనం

- కొండపైన ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు
- ఈవో భాస్కరరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచన మేరకు యాదగిరిగుట్ట స్థానిక భక్తులకు ప్రతి మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి 5:30 వరకు అంతరాలయ దర్శనం సదుపాయం కల్పించామని ఆ ఆలయ ఈవో ఏ భాస్కరరావు తెలిపారు ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పై సమయం ను భక్తుల రద్దీ మేరకు పొడగిస్తమన్నారు.కొండపైన ప్లాస్టిక్ నిషేధం కూడా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.అర్జిత సేవలో సంప్రదాయ దుస్తులకు ప్రాధాన్యత నిచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.భక్తులకు సౌకర్యం కల్పించడమే పరమ అవధిగా పనిచేస్తున్నామన్నారు.ప్రతిరోజు ఉచితబస్సుల ద్వారా సుమారు రోజుకు 22,000 మంది భక్తుల్ని కొండపైకి తరలిస్తున్నామన్నారు.భక్తులు కొండపైన నిద్ర చేసేందుకు డార్మెంటరీ హాల్ నిర్మించామని వివరించారు.మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక టాయిలెట్లు నిర్మించామన్నారు .భక్తులు ఆహ్లాదం కొరకు సాయంత్రం సమయంలో సంగీత కచేరి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం పర్మినెంట్‌గా నీడ కొరకు పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు.భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసా యిపేట ఆదివారం,ఎండి గోరే కుమార్తె పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించి రూ.5వేల ఆర్థికసాయాన్ని మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయజహంగీర్‌గౌడ్ అంద జేశారు. మాజీ ఒకటో వార్డు మెంబర్ ఎండి ఉస్మాన్ ఒకటో వార్డు లో ప్రతి ఆడపిల్ల పెండ్లి తన వంతు సాయంగా రూ.5 వేలిస్తానని ఇచ్చిన మాట తప్పకుండా జరిగిన ఎండి గోరే కుమార్తె పెళ్లికి హాజరై రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి యాకూబ్‌అలీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎస్‌కె.ఖరీంసాబ్, ఎస్.కె ఇమామ్‌పాషా, ఎండి కబీర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ గెలుపు పట్ల బీఆర్ఎస్ సంబురాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదివారం భువనగిరి పట్టణంలోని ప్రిన్స్‌చౌరస్తా ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఇట్ట బోయిన గోపాల్, కాజా అజీముద్దీన్, పాండు, నయీముద్దీన్, సురేష్ యాదవ్, బబ్లు, అంజద్ అలీ, సుభాష్, భిక్షపతి, యువ నాయకులు నాగారం సూరజ్, శివ, నరేష్ పాల్గొన్నారు.



నేటి నుండి బడిబాట

- జిల్లాలో 1483 పాఠశాలలు
- 12న పాఠశాలలు ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచేందుకుగానూ జూన్ 3 నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునర్‌ప్రారంభం కానుండగా, బడిబాట కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 19 వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 3 నుంచి 11 వరకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదేళ్ళ పైబడిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేర్పించడం, బడి ఈడు పిల్లలు, బాలలు, బాలకార్మికులు, బడి బయటి పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పిస్తారు.

నల్లగొండ జిల్లాలో ని 1483 సర్కారు స్కూల్స్ ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 1126, ప్రాథమికోన్నత పాఠశాలలు 128, ఉన్నత పాఠశాలలు 229 ఉన్నాయి. ప్రస్తుతం వీటి పరిధిలో సుమారు 101222 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.వీరి సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఉమ్మడి కృషి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు, స్వచ్ఛందసంస్థలను భాగస్వామ్యం చేసి పిల్లలను పాఠశాలలో చేర్పించనున్నారు.ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడి, పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన అందిస్తుండడంతో ప్రవేశాలు పెంచేలా పాఠశాల విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నారు.దీంతో పిల్లల చదువు కోసం తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకపోగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించనుంది.

జూన్ 12 నుంచి నిర్వహించే కార్యక్రమాలు

12వ తేదీన వెల్‌కం డే..పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలి. పాఠశాలను సుందరీకరించి, పండుగ వాతావరణంలో పిల్లలకు ఆహ్వానం పలకాలి.13న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసీ(ఎఫ్ఎల్ఎన్).14 న సామూహిక అక్షరాభ్యాసంతః కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో అక్షరాభ్యాసం పండుగలా చేయించాలి.15 న ప్రత్యేక అవసరాల పిల్లలకు ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించాలి,బాలికల విద్య, కెరియర్ గైడెన్స్ ఇవ్వాలి.18 న పాఠశాలల్లో మొక్కలు నాటడం, రెండు భాషల్లో ముద్రిస్తున్న పుస్తకాల గురించి వివరించాలి. 19న స్పోర్ట్స్‌డే..విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆడించాలి.

ప్రభుత్వ పాఠశాల స్వీపర్లకు ఎమ్మెల్యే జీతం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రకటన

మిర్యాలగూడ:మిర్యాలగూడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంచలన ప్రకటన చేశారు. నియోజకవర్గంలోని 29 ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లకు తన జీతం నుండి వేతనాలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో జీతాలు ఇవ్వలేక స్వీపర్లను విద్యాశాఖ పక్కకు పెట్టగా వారికి తన జీతం నుంచి వేతనం ఇస్తానని ప్రకటించారు. తన ఎమ్మెల్యే పదవి కాలం ఉన్నంతవరకు స్వీపర్లకు జీతాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇక నుంచి వారంలో మూడు రోజులు ఊరు..వాడ..తండా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతాలలో పర్యటిస్తూ.. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. గత పది ఏళ్లగా ఆయా వార్డులలో, గ్రామాల్లో, తండాల్లో జరిగిన అభివృద్ధి సమీక్షించి, అవసరాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు స్థానికులతో ప్రణాళికలు రూపొందించేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. గుర్తించిన అభివృద్ధి పనులను తక్షణం అమలు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.

ఓట్ల లెక్కింపులో చివరి వరకు అప్రమత్తంగా ఉండాలి

- కౌంటింగ్‌లో ఫారం17- సీ ప్రిపరేషన్ జాగ్రత్తగా చేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ కలెక్టరేట్ :ఈనెల 4 న జరగబోయే పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్‌లో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, 17-సి ఫార్మాట్ ప్రిపరేషన్ చాలా జాగ్రత్తగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ లలో చెల్లినవి, చెల్లనివి వేరుచేసి లెక్కించిన తర్వాత డిక్లరేషన్ ఏ విధంగా తయారు చేయాలి, కంట్రోల్ యూనిట్స్ టేబుళ్లకు కేటాయించిన విధంగా వచ్చిన తర్వాత చేయాల్సిన పనులు, చేపట్టాల్సిన బాధ్యతల గురించి ట్రైనర్ తోట సోమయ్య వివరించారు.ఈ కార్యక్రమంలో శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ట్రైనర్ తోట సోమయ్య పాల్గొన్నారు.

వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఎర్రజెండా ముద్దుబిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు,అమరజీవి బడుగు వెంకటయ్య అని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు.బడుగు వెంకటయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, ఊట్కూరి జంగయ్య, గంగాపురం వెంకటయ్య, ఐలాపురం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జూన్ 03. 2024 | www.navatelangana.com

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సుభాష్ సెంటర్‌లో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సీనియర్ నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు పూస బాలకిషన్, ఎండి జమీరుద్దీన్, నల్ల వెంకట్ రెడ్డి, సాల్వేరు లింగం, గోదాసు భాస్కర్, గోగు హరిప్రసాద్, ఎండి నాసర్, ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, ఎండి రెహాన్, పున్న వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు లేక కార్యదర్శితో జెండావిష్కరణ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని సూర్యతండ ప్రధానోపాధ్యాయులు సత్యమూర్తి విధులకు హాజరు కాకపోవడంతో తప్పని పరిస్థితిలో అంగన్వాడి టీచర్ వాణి పంచాయతీ కార్యదర్శి మహేందర్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిపై సత్యమూర్తికి ఫోన్ చేసి వివరాలు అడగగా తాను పాఠశాలకు 9.45కి వచ్చానని, ఎవరూ లేకపోవడంతో వెనుతిరిగానని తెలిపారు. సత్యమూర్తిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. సదరు పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో వేరే తండాకు కేటాయించడం జరిగిందని కానీ అతను ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఎక్కడా హాజరు కాలేదని అతనిపై డిఈఓకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

సర్కార్‌బడుల ప్రారంభానికి సర్వం సిద్ధం

- ఈనెల 12 నుండి పాఠశాలల పునర్‌ప్రారంభం
- పాఠశాలల మౌలిక అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం
- జిల్లాకు చేరిన 80శాతం పాఠ్యపుస్తకాలు
- విద్యా సంవత్సర ప్రారంభ నాటికి ఒక జత ఏకరూప దుస్తులు పంపిణీ
- జిల్లాలో కొరవడిన ఉపాధ్యాయుల కొరత

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



గత ప్రభుత్వంలో విద్యా సంవత్సర ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలను గుర్తించిన నూతన ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలతో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ముందుకెళ్తుంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, మౌలిక సదుపాయల అంశాలపై దృష్టి సారించింది. ప్రభుత్వ పాఠశాలలకు కొత్త పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు జిల్లాకు వచ్చేశాయి. ఈనెల 12న పాఠశాలల పునర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలను జిల్లాకు పంపించడం జరిగింది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు పంపిణీ చేసే విధంగా ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 647 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 421 ప్రాథమికోన్నత పాఠశాలలు 67 ఉన్నత పాఠశాలలు 159 ఉండగా గురుకులాలు, కేజీవీబీలు,మోడల్ స్కూల్స్ కలిపి 40 ఉన్నాయి. వీటి పరిధిలో 56,212 విద్యార్థులు చదువుకుంటున్నారు.

పంపిణీకి సిద్ధంగా ఉన్న పాఠ్యపుస్తకాలు

ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అవసరమైన పాఠ్యపుస్తల పంపిణీకి సిద్ధం చేస్తున్నారు.జిల్లామొత్తంగా అన్ని సబ్జెక్టులకు 2,64,985 పాఠ్యపుస్తకాలు అవసరమని జిల్లా విద్యాశాఖఅధికారులు ఇటీవల ఉన్నత విద్యాధికారులకు ఇండెంట్ పంపించగా జిల్లాకు ఇప్పటివరకు 3,13,442 పాఠ్యపుస్తకాలు పంపించగా గత విద్యా సంవత్సరంలో నిల్వ ఉన్న పాఠ్యపుస్తకాలు 4,532 ఉండగా ఇంకా 43,928 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉన్నది. ఇప్పటికే 80 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఈ పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రంలోని మీనానగర్‌లో ఉన్న గ్రంథాలయంలో భద్రపరిచారు.

విద్యా సంవత్సర ప్రారంభ నాటికి ఏకరూప దుస్తుల పంపిణీ

జిల్లాలోని 647 పాఠశాలల్లో 22,166 మంది బాలురు, 25,126 మంది బాలికలతో కలిపి మొత్తం 47,292 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ పంపించిన వస్త్రం జిల్లాకు అందింది.ఈ వస్త్రాన్ని 541 స్వయం సహాయక సంఘాలకు డీఆర్డీఏ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖలు ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాల్లో ఏకరూప దుస్తులు సిద్ధం చేస్తున్నారు.జూన్ 12న పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ ఒక జత ఏకరూప దుస్తులు పంపించడానికి విద్యాశాఖ కసరత్తు చేస్తున్నది.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

పాఠశాలల అభివృద్ధి సాధనకై ప్రభుత్వం ముందడుగు వేసింది.మౌలికసదుపాయాలకల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.పాఠశాలల మౌలిక సదుపాయాలకు జిల్లాలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 553 పాఠశాలలో (కేజీవీపీ, మోడల్ స్కూల్స్ కలిపి) తాగునీరు, విద్యుదీకరణ, టాయిలెట్ల మరమ్మతు తరగతి గదులు,ఇతర మైనర్ రిపేర్లను చేపట్టడం కోసం దాదాపు జిల్లాకు రూ.24 కోట్ల నిధులను కేటాయించారు.ఈ పనులన్నీ పాఠశాలలు తెరిచే నాటికి సిద్ధం చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు.పాఠశాలలకు పెయింటింగ్ వేయుట, డ్యూయల్ డిస్కులు, గ్రీన్‌చాక్ బోర్డులు పంపిణీ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను, పంపిణీ చేయడానికి జిల్లా విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఎంఈఓ లకు అందించారు. ఆయా మండలాల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా ఎంఈఓ లు పాఠశాలలకు కేటాయించిన పాఠ్యపుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు అందించనున్నారు.

ఉపాధ్యాయుల కొరత

అన్ని రకాల పాఠశాలలో2,883 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లాలో 500 ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు ఉన్నాయి.పాఠశాలలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఖాళీగా ఉన్న పోస్టులలో ఉపాధ్యాయుల అడ్జస్మెంట్‌ను నిర్వహిస్తామని ఇటీవల కాలంలో జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

విద్యా సంవత్సర ప్రారంభంనాటికి పంపిణీ పూర్తి చేస్తాం

జిల్లా విద్యాశాఖ అధికారి-డా. కె. నారాయణరెడ్డి



2024 -25 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలకు పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను 100శాతం అందించే విధంగా చర్యలు చేపడతాం.ప్రభుత్వ పాఠశాలలో అక్షరాస్యతను పెంచేందుకు విద్యా ప్రణాళికను విద్యాశాఖ రూపొందించింది.ప్రభుత్వ విద్యబలోపేతం కోసం పాఠశాలల మౌలిక సదుపాయాల కృషికి చర్యలు చేపడుతున్నాం.జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సర ం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బేసిక్స్ నేర్పడం కోసం ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నాం.

ఉద్యమలక్ష్యాలు నెరవేర్చేందుకు ఉన్నత విద్యాసంస్థలు కృషి చేయాలి

- ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉద్యమ లక్ష్యాలు నెరవేర్చేందుకు ఉన్నత విద్యాసంస్థలు కృషి చేయాలనీ ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దశాబ్దాల పాటు వివక్షకు వ్యతిరేకంగా నీళ్ళ,నిధులు, నియామకాల అస్తిత్వం కోసం నిరంతరం పోరాటం చేసిన అమరవీరులకు రుణపడి ఉంటామన్నారు.తల్లడిల్లిన ప్రతి గుండెకు చమర్చిన ప్రతి కంటికి కడుపుకోతను సైతం భరించి భవిష్యత్‌ను వాగ్దానం చేసిన ప్రతి తల్లిదండ్రుల పాదాలకు ప్రణమిల్లి ఉద్యమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.సమ్మిళిత సామాజిక ప్రజా తెలంగాణసాధనలో ఉన్నత విద్యా సంస్థలైన విశ్వవిద్యాలయాల పాత్ర మరింత క్రియాశీలకంగా మారాల్సిన అవసరం ఉందన్నారు.మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పురోగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీటూ వీసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా ప్రేమ్‌సాగర్, డాక్టర్ మార వెంకటరమణారెడ్డి, డాక్టర్ దోమల రమేష్, డా మిర్యాల రమేశ్, ఆచార్య ఆకుల రవి, డా హరీష్ కుమార్, డా లక్ష్మీప్రభ, డా మురళి, డా శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ భిక్షమయ్య, డాక్టర్ సీహెచ్.రమేశ్, డాక్టర్ నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు సాయిజస్వంతి ఎంపిక



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నెక్కంటి సాయిజస్వంతి జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుంది. మే 28 2024 లో హైదరాబాద్ పరిధిలో ఉన్న హయత్ నగర్ వార్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషన్ అకాడమీలో జరిగిన 47 వ సీనియర్ జాతీయస్థాయి త్రోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభను చూపించి జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. సాయి జస్వంతి జూన్ 6 ,7 ,8 తేదీలలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో ఉన్న వర్డ్‌అండ్ డీడ్ ఎడ్యుకేషన్ అకాడమీలో జాతీయస్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ప్రకటించింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం శ్రీరంగం, ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ చిత్ర, వైస్ ప్రెసిడెంట్ రాజుగుప్తా, ట్రెజరీ జమీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాల చైర్మెన్ బండివీణ అనిల్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల ఏవో పోలగోవర్ధన్, బాలగోని లింగయ్య, మహమ్మద్ ఫరీద్, కూనురు మధు,అతిముద్దీన్, తదితరులు పాల్గొని అభినందించారు.

సత్య సయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సత్యసాయి మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ ఏవీస్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జగదీష్, వంశీ, రాజ్ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ కు సంబంధించి 20 శాతం తగ్గింపు ఇస్తామని హాస్పిటల్ వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు దేవరశెట్టి శ్రీనివాసులు, సభ్యులు మిట్టపల్లి యాదగిరి, పారేపల్లి రంగయ్య, యాదగిరి, బ్రహ్మయ్య సత్యనారాయణ, లక్ష్మణ్, నాగమణి, శాంతమ్మ, పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఇండియా కూటమికి గెలుపు అవకాశాలు ఎక్కువ

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా పూటనికి కూటమికి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నకిరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశాభావం వ్యక్తం చేశారు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కూటమికి పట్టం కట్టారని ఎగ్జిట్ పోల్స్ వస్తున్న దాంట్లో నిజం లేదని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎక్కువ స్థానాలు గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పది నుంచి 12 స్థానాలు గెలుస్తామని చెప్పారు.

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికార్ని, కలెక్టర్ హనుమంతు కె జెండగే
- కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు
- డీసీపీ రాజేష్‌చంద్ర

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంత్ కే జెండగే తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాలులో ఆయన మీడియా సిబ్బందితో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈనెల 4 వ తేదీన అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఇబ్రహీంపట్నం నియోజక వర్గం 343 పోలింగ్‌కేంద్రాలకు గాను 20 టేబుళ్ల,18 రౌండ్లు, మునుగోడు సంబంధించి 317 పోలింగ్‌కేంద్రాలకు గాను 18 టేబుల్స్, 18 రౌండ్లు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుల్లు, 19 రౌండ్లు, నకిరేకల్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుళ్ళ, 23 రౌండ్లు, తుంగతుర్తి సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలకు గాను 18 టేబుల్స్, 19 రౌండ్లు, ఆలేరు సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 23 రౌండ్లు, జనగాం సంబంధించి 278 పోలింగ్‌కేంద్రాలకు గాను 14 టేబుళ్ల, 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేబుల్ ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రోఅబ్జర్వర్ ఉంటారని, మైక్రోఅబ్జర్వర్‌తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్ట్ నమోదు చేస్తారని, పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేకహాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, హోమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుందని, ఒక టేబుల్‌కు ఒక సూపర్వైజరు, ఇద్దరు అసిస్టెంట్లు, తహశీలుదారు స్థాయి ఎఆర్‌ఓ ఉంటారని, 14 టేబుల్స్ సంబంధించి ఏఆర్‌ఓలు ఉంటారని తెలిపారు. దీనితో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటిపిబిఎస్ పద్ధతిలో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి రెండు సార్లు శిక్షణ ఇచ్చామని, ఇద్దరు అబ్జర్వర్లు రాబర్ట్‌సింగ్ క్షేత్రమయిమ్, ఎండి ఎజబాహుస్సేన్ కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి డ్యూటీ పాస్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్క టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి కూడా పాసులిస్తామన్నారు.పాసులు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం బ్యాలెట్ కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.అనంతరం డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్‌చంద్ర మాట్లాడుతూ అరోరా కాలేజీలో కౌంటింగ్ కోసం మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి స్ట్రాంగ్‌రూమ్ వద్ద సీఏపీఎఫ్ భద్రతా సిబ్బందితో పాటు స్టేట్ సాయుధ సిబ్బంది, ఎఆర్ ఫోర్స్, సివిల్ ఫోర్స్ ఉంటుందని, అలాగే స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్ కూడా ఉంటుందని, పాస్లు లేకుండా ఎవరూ అనుమతించబడరని, పోలీసు బారికేడింగ్ నుండి వాహనాలను అనుమతించరని, రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్స్, అంబులెన్స్, అగ్నిమాపకవాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.మీడియా పాయింట్ కోసం ఏర్పాటు చేశామని, మీడియా సిబ్బంది ఎస్కార్ అధికారితో వెళ్లి కవర్ చేయాలని, అభ్యర్థులకు అన్ని సెగ్మెంట్లకు అనుమతి ఉంటుందని, పోలింగ్ ఏజెంట్లకు మాత్రం వారి కౌంటింగ్ హాలుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.పోలీసు హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియచేస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఫలితాలపైనే అందరి దృష్టి

- లెక్కింపునకు ఒక్క రోజే, 4న లెక్కింపు
- సర్వత్రా ఉత్కంఠ, జోరుగా చర్చలు
- అంతుచిక్కని ఫలితం, ఎగ్జిట్ పోల్ ఫలితాల హల్‌చల్
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- ఫలితాలపై అభ్యర్థులు, నాయకుల్లో ఉత్కంఠ
- పోలింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భారీ భద్రత

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ ఎన్నికలకు శనివారంతో ముగింపు దశకు చేరుకోవడంతో అందరి దృష్టి ఇక ఎన్నికల ఫలితాలపైనే కేంద్రీకృతమైంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ రకరకాల ఫలితాలను వెల్లడించడంతో పలు పార్టీలలో వాడీవేడి కొనసాగుతోంది. ప్రధానంగా రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్, బీజేపీ ల మధ్య నెలకొన్న తీవ్రమైన పోటీ నేపథ్యంలో అత్యధిక స్థానాలను ఇరు పార్టీలు కైవసం చేసుకుంటాయని ఎగ్జిట్ పోల్స్ పేర్కొంటున్నాయి. కాగా ఫలితాలు మాత్రం ఏ విధంగా ఉండ నున్నాయో మంగళవారం నాడు తేల నున్నది. కాగా ఈ క్రమంలో నల్గొండ, భువనగిరి కేంద్రాలలో కౌంటింగ్ చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఇక అందరి దృష్టి లోక్‌సభ ఓట్ల లెక్కింపుపై పడింది. ఇంకా కేవలం ఒక్క రోజులో ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈనెల 4 వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయన్న ఆత్రుత అందరిలోనూ నెలకొన్నది. నల్లగొండ లోక్సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన రఘువీర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా కృష్ణ రెడ్డి, బీజేపీ నుండి సైదిరెడ్డిలు పోటీ చేసిన విషయం తెల్సిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్లమెంట్ ఎన్నికలలో ముక్కోణపు పోటీ నెలకొనడంతో పార్లమెంట్ ఫలితం ఊహించడం తలపండిన రాజకీయ విశ్లేషకులకు సైతం అంతుచిక్కడం లేదు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి మల్లేష్, సీపీఐ(ఎం) నుండి జహంగీర్, బీజేపీ నుండి బూర నర్సయ్య గౌడ్‌లు పోటీ చేశారు. ఇక్కడ మాత్రం అందరి మధ్య నువ్వా నేనా అనే విధంగా పోరు నడిచింది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్లు ఎటువైపు పడ్డాయ అంటూ లెక్కలు వేస్తున్నారు.

కౌంట్ డౌన్..

పార్లమెంట్ స్థానాలు ఓట్ల లెక్కింపు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. గత నెల 13 వ తేదీన పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత నల్గొండ లోక్‌సభ స్థానం పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను నల్గొండలోని వేర్హౌస్ స్ట్రాంగ్ రూమ్‌లో, అలాగే భువనగిరి లోక్ సభ స్థానం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంలను అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్‌లో మూడంచెలతో కూడిన పటిష్టమైన భద్రతలో ఉంచారు. మధ్యమధ్యలో అధికారులు పలుమార్లు ఈ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. పార్టీ ప్రతినిధులతో చర్చలు కేంద్రాలలో అనుసరించాల్సిన విధానాలపై ఆయా పార్టీల ప్రతినిధులతో నల్గొండ , భువనగిరి జిల్లా కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. అన్ని శాసనసభ నియోజకవర్గాల వారీగా వచ్చిన ఓట్లను క్రోడీకరించి పార్లమెంటు ఫలితంగా ఓటర్ల వివరాలను రౌండ్ ల వారిగా వెల్లడిస్తారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుల్ ఏర్పాటు చేయగా 22 రౌండ్లో వరకు కౌంటింగ్ కొనసాగుతుంది.

నల్గొండ లోక్‌సభ పరిధిలో..

పురుషుల కంటే మహిళ ఓట్లే అధికంగా ఉన్నాయి. మహిళా ఓటర్లు 8,80,453 మంది ఉండగా.. పురుష ఓటర్లు 8,44,843 మంది ఉన్నారు. నల్గొండ పార్లమెంటు పరిధిలో మొత్తం 17,25,465 మంది ఓటర్లు ఉన్నారు. నల్గొండ పార్లమెంట్ బరిలో 22 మంది అభ్యర్థులు ఉన్నారు. నల్గొండ పార్లమెంట్‌లో మొత్తం 2061 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి..

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇలా..

భువనగిరి లోక్‌సభ నియోజక వర్గ పరిధిలో మొత్తం 18,08,585 ఓట్లు ఉండగా.. అందులో మహిళలు 8,98,416 పురుషులు 9,10,090, ఇతరులు 79 మంది ఉన్నారు. పోటీలో 39 మంది అభ్యర్థులు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 2141ఉన్న విషయం తెల్సిందే.

ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్..

ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించనున్నారు. పార్టీలో ఏజెంట్లు అంతా ఉదయం ఆరున్నర గంటల వరకే కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. వారి సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్లో సీళ్లను తీస్తారు. దుప్పలపల్లిలో గల వ్యవసాయ గొడౌన్స్‌లో లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలైన ఓట్లను మొత్తంగా 144 రౌండ్లలో లెక్కిస్తారు. భువనగిరి లోక్సభ పరిధిలో ప్రతి సెగ్మెంట్కు 15 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనుమతి పత్రాలు ఉన్నా వారికే ఓట్ల లెక్కింపు కేంద్రానికి అనుమతి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ రకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల శాసనసభ నియోజకవర్గాలలో గెలుపోటములపై అభ్యర్థులతోపాటు పార్టీలలో ,నాయకులలో, ప్రజలలో ఉత్కంఠ నెలకొంది. గెలిచే విజేత ఎవరో 4 న జరిగే లెక్కింపుతో తేల నున్నది.

బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-మోతె

బొడ్రాయి తృతీయ వార్షికోత్సవంలో భాగంగా మండల పరిధిలోని విభాల పురం గ్రామంలో బొడ్రాయి విగ్రహాన్ని ప్రజలు జలబిందులతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా యజ్ఞలు నిర్వహించి కొబ్బరికాయలతో పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏపూరి వీరస్వామి మొక్క వీరమ్మ వీరస్వామి మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైనంపాటి ప్రభాకర్ రెడ్డి మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి ముల్కూర్ గోపాల్ రెడ్డి ఎన్ మల్లయ్య నాయిని వెంకన్న భక్తులు పాల్గొన్నారు.

'ఉద్యమాలతో సంబంధం లేని వాళ్లు ఉద్యమ కారులా'

నవతెలంగాణ-సూర్యాపేట

నియోజకవర్గంలో ఏనాడు తెలంగాణ ఉద్యమంలో లేనివాళ్ళ తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వం ఉద్యమకారులను ఏ విధంగా గుర్తించారో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నదని తెలంగాణ ఉద్యమకారుడు బోల్క వెంకట్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2009 నుండి 2014 వరకు ఏనాడు ఉద్యమ సమయంలో ఊసు తెలియని వాళ్ళు ఉద్యమకారులుగా చెప్పుకొని కొంతమంది నిజమైన ఉద్యమవలి కారులు అన్యాయం చేసే విధంగా ఉద్యమకారుల లిస్టు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్కూలుకు వెళ్లే పిల్లలు పేర్లు పెట్టి తెలంగాణ ఉద్యమకారులుగా 91 మంది అని గుర్తించి వారికి ఐడి కార్డులు ఇవ్వడం పెద్ద మోసం అని ధ్వజమెత్తారు. నిజమైన ఉద్యమకారులు ఎవరో కాదో ఇప్పటికైనా గుర్తించకపోతే చరిత్రలో దొంగలుగా మిగిలిపోతారని పేర్కొన్నారు.

చెరువులో జోరుగా మట్టి తోలకాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర చెరువులో జోరుగా మట్టి తోలకాలు జరుగుతున్న అధికారులు మాత్రం అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఎన్నికల జాతర అయితే ఇదే అదునుగా భావించిన కొంతమంది జెసిబిల సహాయంతో మట్టిని తోడుతూ ట్రాక్టర్లతో జాతరను తలపించే విధంగా మట్టిని అమ్ముతున్నారు. అధికారులు రెండు అడుగుల లోతులో తోముకొమ్మని ఆ మట్టిని వ్యవసాయ పొలాలకు ఎరువుగా తరలించవచ్చు అని తెలిపారు. కానీ కొంతమంది అక్రమార్కులు అధికారులు మాటలను తుంగలో తొక్కి ఎనిమిది నుంచి పది అడుగుల లోతులో జెసిబిలతో తోముతూ మట్టిని ట్రాక్టర్లతో తరలించి పొలాలకు అమ్ముతున్నట్లుగా తెలుపుతూ వెంచర్లకు అమ్ముకుంటున్నారు అని తమ్మర గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు మట్టిని చెరువు శిఖం భూములకు కూడా తరలించి ఎత్తు పెంచి సుమారు 5 ఎకరాలు కబ్జా చేసినట్లు ఆరోపిస్తున్నారు. అధికారులకు విన్నవించుకున్న ఎన్నికల హడావిడిలో ఉన్నామని తెలుపుతున్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ్మర చెరువును కాపాడాలి అని కోరుకుంటున్నారు.



పరిశీలించి చర్యలు తీసుకుంటాం: తాసిల్దార్ సాయిగౌడ్

చెరువు మట్టిని పంట పొలాలకు తోలుకోమని చెప్పాము. కానీ వెంచర్లకు అమ్ముకుంటే సగించేది లేదు వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ్మర చెరువులో జరుగుతున్న మట్టితవ్వకాల గురించి ఎటువంటి ఫిర్యాదు అందలేదు. అయినా పరిశీలించి మట్టి తవ్వకాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకుంటాము.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తొండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ ,పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విలియం కర్రీ, గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో, గ్రామ ప్రత్యేకాధికారి నిరంజన్‌వలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు అరవిందరాయుడు,కాంగ్రెస్ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ల తో పాటు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ



ఆత్మకూర్‌ఎంలో..

సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటానికి పార్టీ



మోటకొండూరులో..

నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా,వైస్ఎంపీపీ భాషబోయినపద్మపాపయ్య, ఎంపీటీసీలు యాస కవిత ఇంద్రారెడ్డి,ఎం.వెంకటేశ్వర్లు, సోలిపురం మల్లారెడ్డి, అధికారులు పాండు మల్లికార్జునరావు, ఆనంద్‌కుమార్,నాయకులు జన్నాయికోడె నగేష్, యాస ఇంద్రారెడ్డి, కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, నోముల వెంకటరెడ్డి, తండనరసింహ, కట్టెకోలహనుమంతు, పోతగానిమల్లేశం, నాగం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సత్య నారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ కార్యాలయంలో పోలేబోయిన లింగయాదవ్, బీఆర్ఎస్ కార్యాలయంలో కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎల్లెంల సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ :యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య,ఎంపీటీసీలు కొక్కలకొండ అరుణ, రేపాక మౌనిక, ఎర్ర పోశయ్య, కాల్నే ఐలయ్య, కర్రె వీరయ్య, ఎడ్ల రామ్ రెడ్డి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్‌రెడ్డి ,ఎంపీటీసీలు కాంగ్రెస్ యాదవ్ మోహన్ బాబు నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడరూరల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు రాయపుడి వెంకటనారాయణ ను పలువురు నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది వసంతాలు నిండి 11వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. సందర్భంగా రాయపూడి వెంకటనారాయణ శాలువా పూలమాల తోటి సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో. ఉద్యమకారుడు ఘన సన్మానం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటి పులి శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, లైటింగ్ ప్రసాద్, ఎస్కే గౌస్, జగ్గు, గునుగుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరులో...



కోదాడరూరల్‌లో..



ఆత్మకూర్‌ఎంలో..



తుర్కపల్లిలో...